విశాలాంధ్ర కృష్ణా జిల్లా

మెరిట్ విద్యార్థులకు నగదు బహూకరణ

విశాలాంధ్ర-మచిలీపట్నం : తెలుగు రాష్ట్రాల్లోని 50 బ్రాంచీలుగా విస్తరించిన విశాఖ పట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఆర్థిక కార్యకలాపాలతో పాటు సభ్యుల సంక్షేమంలోనూ ముందంజలో ఉంటుందని బ్యాంకు డైరెక్టర్లు పొట్లూరి రమణారావు, చిన్నం కోటేశ్వరరావు, విజయవాడ జోనల్ మేనేజర్ సిహెచ్ వీఆర్ సుబ్రహ్మణ్యం అన్నారు. మచిలీపట్నం బ్రాంచ్ పరిధిలోని సభ్యుల కుటుంబాలలో ప్రతిభ చూపిన ఏడుగురు విద్యార్థులకు గురువారం బ్యాంక్ ఆవరణంలో నగదు మెరిట్ సర్టిఫికెట్లు చిరు కానుకలు అందజేశారు. ఎంసెట్ 1000లోపు ర్యాంకు సాధించిన విద్యార్థికి రూ.10 వేలు, ఇంటర్ విద్యార్థుల నలుగురికి రూ.7,500 వేల చొప్పున మొత్తం రూ.30 వేలు, పదవ తరగతి విద్యార్థులకు రూ.5 వేలు చొప్పున ఇద్దరికీ మొత్తం రూ.50 వేల చెక్కులను పంపిణీ చేశారు. పదవ తరగతి విద్యార్థులకు మహాత్మాగాంధీ ఆటో బయోగ్రఫీ పుస్తకం, ఇంటర్ విద్యార్థులకు ట్రగుల్స్ ఫేసుడు ఇన్ ఇండిపెండెంట్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విశాఖపట్నం కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ పరిధిలోని ప్రతిభ చూపిన 360 మంది విద్యార్థులకు విద్యాప్రతిభ పురస్కారాలు కింద రూ.23,37,500 లక్షలు 50 బ్రాంచీల పరిధిలో ఇస్తున్నట్లు తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు మొత్తం 7 వేల కోట్ల ఆర్థిక కార్యకలాపాలతో దేశంలోని1541 కో ఆపరేటివ్ అర్బన్ బ్యాంకుల్లో వివిధ అంశాలలో మన విశాఖపట్నం కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 15 స్థానంలోపు ఉన్నదని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ అజయ్ కుమార్, బ్యాంకు సంప్రదింపుల కమిటీ సభ్యులు మోదుమూడి రామారావు, సూర్యనారాయణ, రామాంజనేయులు, శాస్త్రి, పూర్ణచంద్రరావు విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

డీఆర్ఎంగా నరేంద్ర ఆనందరావు పాటిల్ బాధ్యతలు

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విజయవాడ రైల్వే డివిజనల్ మేనేజర్‌గా నరేంద్ర ఆనందరావు పాటిల్ (ఐఆర్‌టీఎస్) డివిజనల్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్ (ఐఆర్‌టీఎస్) 1995 బ్యాచ్‌కి చెందినవారు. ఇంతకుముందు పశ్చిమ రైల్వేలో చీఫ్ ఫ్రైట్ ట్రాన్స్‌పోర్టేషన్ మేనేజర్‌గా పనిచేస్తూ ఇక్కడకు బదిలీ అయ్యారు. పశ్చిమ రైల్వేలో అత్యధిక సరుకు రవాణాను సాధించడంలో కీలక పాత్ర పోషించారు. ఈయన పూణే విశ్వవిద్యాలయం నుండి సివిల్ ఇంజనీరింగ్‌లో బ్యాచిలర్స్ డిగ్రీని కలిగి ఉన్నారు. భారతీయ రైల్వేలో 25 ఏళ్లపాటు వివిధ హెూదాల్లో సేవలందించారు. నార్త్ ఫ్రాంటియర్ రైల్వేలోని లుమ్డింగ్ డివిజన్‌లో అసిస్టెంట్ ఆపరేషన్స్ మేనేజర్‌గా భారతీయ రైల్వేలోకి ప్రవేశించారు. డివిజన్లు, జోనల్ ప్రధాన కార్యాలయాలు, రైల్వే బోర్డులో పనిచేశారు. అనంతరం నూతన డిఆర్ఎం మాట్లాడుతూ ఇండియన్ రైల్వేలో విజయవాడ డివిజన్‌కు గుర్తింపు ఉందని అన్నారు. అనంతరం ఏడీఆర్ఎంలు డి.శ్రీనివాసరావు, ఎమ్.శ్రీకాంత్, ఇతర అన్ని విభాగాల ఉన్నతాధికారులు నూతన డీఆర్ఎంను కలిసి పుష్పగుచ్ఛాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. బదిలీ అయిన డిఆర్ఎం శివేంద్రమోహన్‌కు ఎక్కడా ఇంకా పోస్టింగ్ ఇవ్వలేదు.

సమగ్ర ఓటరు సర్వే నిష్పక్షపాతంగా చేయాలి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వ మండలంలోని 21 గ్రామాలలో గల 54 పోలింగ్ కేంద్రాల కు సంబంధించిన బి.ఎల్.ఓ.లు శుక్రవారం నుంచి నిర్వహించే సమగ్ర ఓటర్ సర్వే కార్యక్రమాన్ని వివాదాలకు తావు లేకుండా నిష్పక్షపాతంగా నిర్వహించాలని తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్ ఆదేశించారు. బిఎల్వోలు వారి కేటాయించిన పోలింగ్.కేంద్రాలు పరిధిలో గల ఇండ్లకు వెళ్లి వివరాలు సేకరించాలే తప్ప ఆఫీసులో కూర్చుని వివరాలు రాసుకోవద్దని సూచించారు.

పదోన్నతుల్లో రిజర్వేషన్లు అడ్డుకునే ప్రయత్నాలను తిప్పి కొడతాం

విశాలాంధ్ర-చల్లపల్లి : ఎస్సీ,ఎస్టీ ఉద్యోగులకు రాజ్యాంగబద్ధంగా ప్రమోషన్లలో అందాల్సిన రిజర్వేషన్ లను అడ్డుకునే ప్రయత్నాలను తిప్పికొడతామని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు స్పష్టం చేశారు. కృష్ణాజిల్లా,చల్లపల్లిలోని బి ఆర్ అంబేద్కర్ సేవా సదన్‌లో సురేష్ బాబు విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ఎమ్మెల్వో(మిడిల్ లెవెల్ ఆఫీసర్స్) కమిటీ రిపోర్టు సాకుతో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లలో కాన్సిక్వేషన్ సీనియారిటీ కి బదులుగా క్యాచ్ అప్ రూల్ తీసుకురావటం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా ఈ అంశంలో ప్రభుత్వం మౌనం వీడి ఎమ్మెల్వో కమిటీ ని రద్దుచేసి రిజర్వేషన్లకు ఎలాంటి భంగం వాటిల్లకుండా స్పష్టమైన ప్రకటన చేయాలని సురేష్ బాబు కోరారు. ఈనెల 23న హైదరాబాదులో ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరగనున్న ఛలో విజయవాడ కార్యక్రమానికి తమ అసోసియేషన్ పక్షాన పూర్తి మద్దతును ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేతలు మేడేపల్లి సుబ్బారావు ,సరేష్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వివాహ వ్యవస్థ ఆదర్శనీయం



విశాలాంధ్ర-విజయవాడ(కల్చరల్) : భారతీయ వివాహ వ్యవస్థ ఆదర్శనీయమైనదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరీక్షల విభాగం కమిషనర్ డి దేవానందరెడ్డి అన్నారు రసభారతి సాహితీ సంస్థ గోళ్ల రాధాకృష్ణమూర్తి, పోలవరపు కోటేశ్వరరావు కళాసమితి ఆధ్వర్యంలో గాంధీనగర్ లోని ప్రెస్ క్లబ్లో డాక్టర్ జంధ్యాల పరదేశిబాబు రచించిన తెలుగు సాహిత్యంలో కల్యాణాలు గ్రంథపరిచయ సభను నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవానంద రెడ్డి మాట్లాడుతూ భారతీయ వివాహ సంప్రదాయంలో అనేక మధురమైన ఘట్టాలు ఉన్నాయ వాటికి శాస్త్రీయతతో పాటు సమాజానికి సందేశం ఇచ్చే అంశాలతో నిండి ఉంటుందని తెలిపారు. సభకు గోళ్ళ నారాయణరావు అధ్యక్షత వహించారు. పరిచయ సభలో డాక్టర్ ఎం ప్రభాకర్ తెలగారెడ్డి సత్యానందం వెన్న వల్ల పాల్గొన్నారు. డాక్టర్ బొమ్మ సాంబశివరావు డాక్టర్ కావూరి సత్యవతి తెలుగు సాహిత్యంలో కల్యాణాలు పుస్తకం పుస్తకం లోని విశేషాలను వివరించారు సాహిత్య అభిమానులు పాల్గొన్నారు.

హరిత హారానికి రెడ్‌క్రాస్ చేయూత

విశాలాంధ్ర-చల్లపల్లి : పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కృష్ణాజిల్లా శాఖ అధ్యక్షుడు తోట సత్యశ్రీరంగ బాలాజీ తెలిపారు. స్వచ్ఛ చల్లపల్లి ఆధ్వర్యంలో జాతీయ రహదారికి హరితహారం కార్యక్రమానికి చేయూతగా రెడ్ క్రాస్ చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని గురువారం చల్లపల్లిలో ఆయన ప్రారంభించారు. బాలాజీ మాట్లాడుతూ, స్వచ్ఛ చల్లపల్లి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛ కార్యక్రమాలు, పర్యావరణ హిత మొక్కలు నాటి సంరక్షించే విధానం ఆదర్శనీయమన్నారు. చల్లపల్లి తహసీల్దార్ కె. గోపాలకృష్ణ, రెడ్ క్రాస్ జిల్లా కార్యదర్శి భవిరి శంకరనాథ్, కోశాధికారి కొండపల్లి రాం బాలాజీలతో కలిసి జిల్లా ఛైర్మన్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ చల్లపల్లి సారధి డాక్టర్ డిఆర్‌కె.ప్రసాద్, చల్లపల్లి సబ్ బ్రాంచ్ ఛైర్మన్ నడకుదురు లీలాబ్రహ్మేంద్ర, వైసఛైర్మన్ పేరం మదుసూధనరెడ్డి, కోశాధికారి ఎండి.ఎకె.జిలానీ, సభ్యులు ఘంటసాల కృష్ణమోహన్, ఆకురాతి హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

కడుపు నొప్పి తట్టుకోలేక మహిళ ఆత్మహత్య

విశాలాంధ్ర-నందిగామ: కడుపు నొప్పి తాగలేక మహిళ ఆత్మహత్య చేసుకున్న ఘటన హనుమంతుపాలెంలో చోటుచేసుకుంది, సమాచారం మేరకు గ్రామానికి చెందిన వట్టెపు అవ్వమ్మ(41) భర్తతో కూలి పనులు చేస్తూ జీవిస్తుంది, ఇద్దరు పిల్లలు ఉన్నారు, బుధవారం అవ్వమ్మకు తీవ్రమైన కడుపునొప్పి రావడంతో ఇంట్లోపురుగుమందు తాగి మరణించింది, అవ్వమ్మ సోదరుడైన కేత వీరుని పాడు గ్రామానికి చెందిన కోట జ్ఞానయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సై పండు దొర గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

సమగ్ర ఓటరు సర్వేకు రాజకీయ పార్టీలు సహకరించాలి

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ పి.రాజాబాబు కోరారు. గురువారం కలెక్టరేట్ చాంబర్లలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ అధ్యక్షతన సవరణ ప్రక్రియ విధివిధానాలపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ నెల 21వ తేదీ నుంచి ఆగస్టు 21 వరకు ఇంటింటా సర్వేలో రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ పార్టీ తరుపున బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించి సర్వే ప్రక్రియలో భాగస్వామ్యం వహించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో డబుల్ ఎంట్రీలు.. నకిలీ ఓట్ల గుర్తింపు, చనిపోయిన వారి ఓట్ల తొలగింపు, వందేళ్ల వయస్సు పైబడిన వారిని గుర్తించడం, డోర్ నంబర్లు లేకుండా ఉన్న, ఒకే డోర్ నంబరుపై పదుల సంఖ్యలో ఉన్న ఓట్లు పరిశీలన, సర్వీసు ఓటర్లు (మిలటరీ), ఎన్‌ఆర్‌ఐ ఓటర్ల వివరాలను సరి చేయడం, దీర్ఘకాలంగా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి ఓట్లను వారి అభీష్టంమేరకు ఏ ప్రాంతంలో ఉండాల కనుక్కుని అక్కడ జాబితాలో ఉంచడం, ఒక బూత్లో సరాసరి 1,500 ఓట్లకు మించి ఉంటే కొత్త బూతు సిఫార్సు చేయడం, పేర్లు, నియోజకవర్గాలు, చిరునామాలు, ఫోన్ నంబర్లు, స్పష్టత లేని ఫొటోలు తొలగించి, మంచి ఫోటోఏర్పాటు, ఫొటో గుర్తింపు కార్డులు మార్పులు, చేర్పులు తప్పుఒప్పులు సరిచేయడం, ఓటర్ల అభ్యర్ధన మేరకు ఒక చోటు నుంచి మరో చోటుకు మార్చడం, కొత్తగా ఓటు హక్కు పొందని వారుంటే వారు ఓటు హక్కు పొందవచ్చని కలెక్టర్ తెలిపారు. సమగ్ర ఓటరు సర్వే ద్వారా నియోజకవర్గం మారినా, ఓటరు జాబితాలో పేర్లు లేక పోయినా, తప్పులున్నా సరిచేసుకునే అవకాశం ఉందని ఆయన తెలిపారు. అలాగే, 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగేలా చూడడంతో పాటు 2024 జనవరి 1వ తేదీకి 18 ఏళ్లు నిండనున్న వారికి కూడా ఓటు హక్కు కల్పించాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. ఆగస్టు 22 తరువాత పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్, రాజకీయ పార్టీల సూచనల ఆమోదం మేరకు ఉంటాయన్నారు. ఈ ప్రక్రియను సెప్టెంబరు 30 నాటికి పూర్తిచేసి అక్టోబరు 17న ఓటరు జాబితా డ్రాఫ్ట్ రోల్‌ను ప్రచురిస్తారని అన్నారు. నవంబరు 30 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తారన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి సూచనలకు మేరకు ప్రత్యేక ఓటరు నమోదు నిర్వహిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ బి.వి.నారాయణరెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ శ్యాం బాబు, వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తరుపున పర్ణం సతీష్‌కుమార్, బహుజన సమాజ్ పార్టీ తరఫున పెగ్గెం ప్రసాదరావు, బీజేపీ తరుపున పంతం వెంకట గజేంద్ర, సీపీఐ(ఎం) తరపున కొడాలి శర్మ, కాంగ్రెస్ పార్టీ తరపున కోకా ఫణిభూషణ్, జనసేన పార్టీ తరుపున కొట్టి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈనెల 26వ తేదీన రాష్ట్ర గవర్నర్ గంగూరు పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని రాష్ట్ర వ్యవ సాయ శాఖ కమిషనర్ సి హరి కిరణ్ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ పర్యటన నేపథ్యంలో గురువారం రాష్ట్ర వ్యవసాయ కమిషనర్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ ఎండీ డాక్టర్ శేఖర్ బాబు, కృష్ణా జిల్లా కలెక్టర్ పి రాజాబాబుతో కలిసి పెనమలూరు మండలం గంగూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని, పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషనర్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన రాష్ట్ర గవర్నర్ పెనమలూరు మండలం గంగూరు గ్రామంలోని రైతు భరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడ రైతుల సంక్షేమం కోసం జరుగుతున్న వివిధ కార్యకలాపాలను పరిశీలిస్తారని, వ్యవసాయ అనుబంధ శాఖల ప్రదర్శనశాలలు తిలకిస్తారని, అనంతరం రైతులతో ముఖాముఖి మాట్లాడతారన్నారు. ఇందుకోసం రైతులు నమోదు చేసుకునే కియోస్కును, సామాజిక తనిఖీ ప్రదర్శన, డిజిటల్ లైబ్రరీ రికార్డులు రిజిస్టర్లు వ్యవసాయ సలహా మండలి సభ్యుల జాబితా ఈ-పంట నమోదు, బ్యాంకింగ్ కర స్పాండెంట్ కార్యకలాపాలు మార్క్ఫెడ్ సేకరణ, మందులు మట్టి విత్తనాల పరీక్ష పరికరాలు వంటివన్నీ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ పర్యటనలో కమిషనర్, కలెక్టర్ వెంట ఉయ్యూరు ఆర్డీఓ విజయ్‌కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ పద్మావతి, డిఎంహెచ్ఓ డాక్టర్ గీతా బాయి, ఏడి సునీల్, డిఎల్డిఓలు సుబ్బారావు, నాంచారావు, తహసిల్దారు శివయ్య, ఎంపీడీవో సునీత శర్మ, గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ జమీల అంజుమ్ తదితర అధికారులు పాల్గొన్నారు.

రేపు ప్రత్యేక లోక్ అదాలత్

విశాలాంధ్ర-మచిలీపట్నం : ఈనెల 22వ తేదీన ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్ పర్సన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణ సారిక గురువారం తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటు ఏలూరు జిల్లాలోని నూజివీడు, కైకలూరు కోర్టుల పరిధిలో ఈ ప్రత్యేక లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మోటార్ యాక్సిడెంట్ కేసులు, భూసేకరణ అంశాలలోని కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. కనుక కక్షిదారులు తమ లాయర్లను సంప్రదించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

దళితుల సమాధులను టిడ్కో జగనన్న కాలనీల సమీపంలో ఏర్పాటు చేయండి : కంచర్ల

విశాలాంధ్ర-గుడివాడ : దళితుల సమాధులు భూమిని కేటాయించే ప్రభుత్వం వాటిని దళితుకు ఉపయోగకరంగా ఉండే ప్రాంతంలో కేటాయించాలని ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకుడు కంచర్ల సుధాకార్ అన్నారు. గురువారం స్థానిక ఆర్‌డిఓ కార్యాలయం వద్ద గుడ్‌మెన్‌పేటకు చెందిన దళితులు ఎంఆర్‌పిఎస్ నాయకులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల సుధాకార్ మాట్లాడుతూ ఇటీవల ముఖ్యమంత్రి గుడివాడ పర్యటనలో పాల్గొనప్పుడు దళితుల సమాధుల ఏర్పాటుకు నిధులను ప్రకటించడం జరిగిందన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో ఏఓ సత్యసులోచనకు విన్నతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు వేశపొగు సుందరయ్య, అద్దంకి మాణిక్యలరావు, సిహెచ్ పాపరావు, బలసాని యోహాన్, రావురి జోషఫ్, కొడాలి బాలు, అద్దంకి కమల్, తదితరులు, పాల్గొన్నారు.

అసమర్థ ప్రభుత్వంతో ఇబ్బందులు : వెనిగండ్ల

కాలువ పూడికతీయిస్తున్న వెనిగండ్ల రాము

విశాలాంధ్ర-గుడివాడ : అసమర్థ ప్రభుత్వంతో రైతులు వ్యవసాయం సాగు చేసుకోలేని పరిస్థితి రావడం బాధాకరమని వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము అన్నారు. గురువారం గుడ్లవల్లేరు మండలంలో పొలిమెట్ల, కుచికాయలపూడి, నుజెళ్ళ, అంగులూరు, సిరిచింతల గ్రామాల పరిధిలోని 12వందల ఎకరాల రైతులకు అవసరమైన మొండి కాలువ పూడికతీత పనులను వెనిగండ్ల రాము ఉచితంగా ఏర్పాటు చేసిన ప్రొక్లైన్‌తో పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిర్లక్ష్యంతో దక్షిణ భారతదేశంలో ధాన్యాగారమైన జిల్లా రైతులకు అవస్థలు పడుతున్నరన్నారు. రైతులకు ఉచితంగా ప్రొక్లైన్ సమకూరుస్తామన్నారు.

టైలర్‌కు అసోసియేషన్ సభ్యుల చేయూత

విశాలాంధ్ర-గుడివాడ : అసోసియేషన్ సభ్యులు కార్మికులు ఆపదలో ఉన్నప్పుడు ఆదుకునేందుకు సహాయ సహకారాలు అందించాలని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు లంకపల్లి లాజర్ అన్నారు. గురువారం టైలరింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగించే టైలరింగ్ అసోసియేషన్ సభ్యుడు చాంద్ భాష అనారోగ్యానికి గురికావడంతో అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సాయం చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు చలపాక సత్యనారాయణ, కార్యదర్శి జె.శ్రీనివాసరావు, కోశాధికారి మంగరాజు, సహాయ కార్యదర్శి కొడాలి నరసింహారావు, గౌరవ సలహాదారు రసూల్ బేగ్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని యువకుడిని కుటుంబ సభ్యులకు అప్పగింత

విశాలాంధ్ర-చల్లపల్లి : కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాకు చెందిన మతిస్థిమితం లేని యువకుడు తప్పిపోయి చల్లపల్లి వచ్చాడు. అతనిని గ్రామానికి చెందిన సామాజిక కార్యకర్త చిరకాల సురేష్ గమనించి ఆరా తీయగా తన వివరాలు, కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్లు ఇచ్చాడు. దీంతో చల్లపల్లి ఎస్ఐ సీహెచ్ చినబాబుకు సమాచారం అందచేశాడు. ఎస్ఐ సహకారంతో యువకుడిని ఆశ్రమంలో సంరక్షించారు. గుల్బర్గా నుంచి వచ్చిన బంధువులు ఆ యువకుడిని అప్పగించారు.

సంక్షేమ ఫలాలు అందించటమే జగనన్న లక్ష్యం : మంత్రి జోగి

విశాలాంధ్ర-పెడన : అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందివ్వడమే జగనన్న లక్ష్యం అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి.రమేష్ అన్నారు. గురువారం పెడన మండలం చెన్నూరు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.లబ్ధిదారులకు ఆదాయ కుల ధ్రువీకరణ పత్రాలు, రైస్ కార్డు లు అందజేశారు. ఓటిఎస్ పథకం కింద లబ్ధిదారులకు ఇంటి రిజిస్ట్రేషన్ పత్రాలు అందజేస్తూ గ్రామంలో ఓ టి ఎస్ కింద 95 మంది లబ్ది పొందినట్లు జగనన్న ఆస్తిగా అభిమానించారు. ఈ కార్యక్రమంలో పెడన ఎంపీపీ రాజుల పాటి వాణి , పెడన మార్కెట్ యార్డ్ చైర్పర్సన్ గరికపాటి చారుమతి నాయుడు, ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కారుమంచి కామేశ్వరరావు, తహసిల్దార్ పీ మధుసూదన రావు, ఎండిఓ రెడ్డయ్య, వైస్ ఎంపీపీ వై వరప్రసాద్, ఎంపీటీసీ కాటం నాగమణి, సచివాలయాల కన్వీనర్ బి నాగబాబు, మండల కన్వీనర్ కే నాగబాబు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా యూనివర్సిటీ ఎన్‌సీసీ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-మచిలీపట్నం : కృష్ణా యూనివర్సిటీ ఎన్‌సీసీ విభాగం కృష్ణా జిల్లా రెడ్ క్రాస్ యొక్క భాగస్వామ్యంతో గురువారం రక్త దాన శిబిరం నిర్వహించారు. ఈ రక్త దాన శిబిరం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనివర్సిటీ వైస్ ఛాన్సెలర్ ప్రొఫెసర్ జి. జ్ఞానమణి మాట్లాడుతూ రక్త దానం అన్ని దానాలలోకెల్లా గొప్పదని, రక్త దాతలను ప్రాణ దాతలుగా అభివర్ణించారు. ఎన్.సీ.సీ. విభాగపు అధికారి డాక్టర్ డి.రామశేఖరరెడ్డి మాట్లాడుతూ రక్తదాన శిభిరంలో 80 మంది రక్త దానం చేశారన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం ఆగుటకు అన్ని విధాలా సహకారం అందించిన యూనివర్సిటీ వీసీ జి.జ్ఞానమణికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బాలాజీ, సెక్రటరీ బి. శంకరనాథ్, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, రసాయన శాస్త్ర అధ్యాపకులు జి. రవి, కె. సీతాలు పాల్గొన్నారు.

రేపు విద్యుత్ సరఫరా నిలిపివేత

విశాలాంధ్ర-గన్నవరం : విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ గన్నవరం సబ్ స్టేషన్ పరిధిలో 11కె.వి శ్రీనివాస ఫీడర్ శుక్రవారం ఉదయం 8.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ పి.హరిబాబు తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు పామర్తి నగర్ సెంటర్. రైస్ మిల్ బజార్. రాజీవ్ కాలనీ. ఎస్ టి బి ఎల్ కాలనీ .మల్లికార్జున స్కూల్ రోడ్డు. ఆ ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియోగదారులు .వ్యాపార వినియోగ దారులు పరిశ్రమల వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

ఓటర్ల జాబితాపై శిక్షణ

విశాలాంధ్ర-కూచిపూడి : ఈనెల 21వ తారీకు నుంచి 54 పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బి. ఎల్ .వోల సారధ్యంలో ప్రారంభమయ్యే ఓటర్ల జాబితా పరిశీలన విధి విధానాలపై తెలుగుదేశం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కార్యాలయంలోశిక్షణా తరగతులను నిర్వహించారు. పామర్రు నియోజకవర్గ టిడిపి సమన్వయ కర్త వర్ల కుమార్ రాజా ముఖ్యఅతిథిగా పాల్గొని పలు సూచనలను అందజేశారు. పోలింగ్ కేంద్రాల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు పార్టీ నాయకులకు దీనిపై అవగాహన కలగజేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు లింగమనేని రామలింగేశ్వర రావు, కార్యదర్శి వీరంకి తులసీదాసు, ఐ సి డి పి ఉప్పలపాటి ప్రవీణ్, పార్టీ సీనియర్ నాయకులు తాతినేని పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు

కోడి పందేలు ఆడుతున్న 60 మంది అరెస్టు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం మండలం సూరంపల్లి వద్ద కోడి పందేలు ఆడుతున్న 60 మందిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల సమాచారం మేరకు గురువారం ఉదయం సూరంపల్లి వద్ద ఓ దినం కార్యక్రమంలో కోడి పందేలు, పేకాట ఏర్పాటు చేశారు. అయితే ఎస్ఈబి అధికారులకు ముందుగా సమాచారం రావడంతో దాడులు చేసి కోడి పందేలు పేకాట ఆడుతున్న 60 మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సుమారు కోటి రూపాయలు స్వాధీనం చేసుకున్నారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఈబి అధికారులు తెలిపారు.

ఉర్దూ సమస్యలపై ఎమ్మెల్సీకి వినతి

విశాలాంధ్ర-పెడన : విజయవాడలోని డెమొక్రటిక్ రాష్ట్ర కార్యాలయం లోని డిపిఆర్‌టియు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణ గుంటూరు ఉపాధ్యాయ నియోజకవర్గ ఎమ్మెల్సీ శ్రీమతి కల్పలత రెడ్డి కి ఉమ్మడి కృష్ణా జిల్లాలోని ఉర్దూ ఉపాధ్యాయ సంఘం నాయకులు ఉర్దూ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఇటీవల జీవో 117 ప్రకారం మెర్జింగ్ అయిన ఉన్నత పాఠశాలలో ఎస్ఏ ఉర్దూ పోస్టులను మంజూరు చేసి పదోన్నతల ద్వారా భర్తీ చేయాలని కోరారు. గుడ్లవల్లేరు మండలంలోని జిల్లా విద్యా శిక్షణా సంస్థ డైట్‌లో ఉర్దూ మీడియంకు ప్రత్యేక విభాగాన్ని ప్రవేశపెట్టాలని పలు సమస్యలను డెమొక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ డి. శ్రీను, ప్రభుత్వ పరీక్షల సంచాలకులు దేవానంద రెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీకి అందజేశారు. ఎమ్మెల్సీ ఈ విషయాన్ని తప్పకుండా విద్యాశాఖ మంత్రి, విద్యాశాఖ అధికారులు, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లి పై సమస్యలను తప్పకుండా పరిష్కారం చూపి న్యాయం చేసి ఉర్దూ పోస్టులను మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డెమొక్రటిక్ పిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షులు డి శ్రీను ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు దేవానందరెడ్డి, కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి అస్లాం, ఎ.పి. యు. టి. యు. కృష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్ద సుల్లాహ ఉన్నారు.

సెమిస్టర్-2 టెస్ట్ పుస్తకాలు పాఠశాలలకు అందజేత

విశాలాంధ్ర-పమిడిముక్కల: ప్రస్తుత విద్యా సంవత్సరానికి మొదటి విడత పాఠ్య పుస్తకాలు అన్ని పాఠశాలలకు జూన్‌లో ఎంఈఓకు ప్రభుత్వం ఇచ్చింది. కొన్ని పాఠశాలలకు తక్కువగా రావటంతో మరళా విద్యార్థుల నుండి కావాల్సిన పుస్తకాలు జాబితా తీసుకుని, సెమిస్టర్ 2 పుస్తకాలను పాఠశాలల వారిగా విద్యార్థుల అందరికి అందెటట్టు ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

సమస్యలు పరిష్కారానికి వీఆర్‌ఏలు దీక్షలు

విశాలాంధ్ర-పమిడిముక్కల: తమ డిమాండ్ల సాధన కు మండల పరిధిలోని గ్రామ సహాయకుల సంఘం స్థానిక రెవిన్యూ కార్యాలయం వద్ద నిరాహారదీక్ష ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు గంగాధర్ ప్రసాద్ మాట్లాడుతూ విఆర్ఏ ల సమస్యలు పరిష్కారం చేపట్టడానికి ఉద్యమ కార్యాచరణ నిర్ణయించారు. ఆగస్టు 7, 8 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద దీక్ష ఆగస్టు 25న జగనన్న కు నేరుగా చెబుదాం అనే కార్యక్రమం విజయవాడ లో చేపడతామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో మండల వీఆర్ఏ నాయకులు వెన్న వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

చేతల మనిషి.. సీఎం జగన్ : ఎమ్మెల్యే కైలే

విశాలాంధ్ర-కూచిపూడి : ప్రజాసంక్షేమం, అభివృద్ధి అంటూ గత పాలకుల మాదిరిగా మాటల్లో చెప్పకుండా సీఎం జగన్మోహన్ రెడ్డి చేతల్లో చూపుతున్నారని ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మొవ్వమండలంలోని పద్దారాయుడు తోట గ్రామ పరిధిలో అధికారులతో, ప్రజా ప్రతినిధులతో కలసి గురువారం డోర్ టు డోర్ క్యాంపైన్ నిర్వహించారు. సర్పంచ్ తాతా స్వప్న, ఎంపీటీసీ మురాల సత్యనారాయణ, కాజ ఉపసర్పంచ్ మందా శ్రీనివాసరెడ్డి, పిఆర్ఏఈ. బి రామారావు, హౌసింగ్ ఏఈ మీ భాస్కర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

494 మందికి ధృవపత్రాలు పంపిణీ

మండల కేంద్రమైన మొవ్వ-1వ సచివాలయంలో గురువారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయ పరిధిలోని 494 మంది అర్జీదారులకు వివిధ రకాల ధృవపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జగనన్న సురక్ష ప్రాముఖ్యతను గురించి అధికారులు ప్రసంగించారు. గ్రామ సర్పంచ్ తూము పూర్ణచంద్రరావు, తాసిల్దార్ సిహెచ్ వీరాంజనేయ ప్రసాద్, ఈ ఓ పి ఆర్ డి వీర్ల సీతారామరాజు, గ్రేడ్ వన్ కార్యదర్శి కె.వి సోమేశ్వరరావు, సచివాలయ గ్రేడ్ 5 కార్యదర్శిగా కొనసాగుతున్న వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ అవనిగడ్డ మహేష్, వీఆర్వో జి. రాజేంద్ర ఫణి కుమార్, సచివాలయం, సిబ్బంది పాల్గొన్నారు.

కాల్వల్లో వ్యర్థాలను తొలగించేందుకు చర్యలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మిషన్-కృష్ణాలో భాగంగా నగరంలోని బందరు. ఏలూరు, రైవస్ కాల్వల ప్రక్షాళన చేయనున్నట్లు నగర పాలక సంస్థ కమిషనర్ తెలిపారు. నగరంలోని కాలువల్లో ప్లాస్టిక్, వ్యర్థాలను తొలగించేందుకు ఏర్పాటు చేసిన మూడు బోట్లను నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద ఉన్న కెనాల్ బండ్‌లో నగర మేయర్ ఆర్.భాగ్యలక్ష్మి, నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ గురువారం ప్రారంభించారు. కమిషనర్ మాట్లాడతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. నగరంలోని మూడు కాలువలుపై చెత్త వేయకుండా బందరు కాలువపై ఉన్న 8 బ్రిడ్జిలకు, ఏలూరు కాలువపై ఉన్న 12 బ్రిడ్జిలకు, రైవస్ కాలువపై ఉన్న 12 బ్రిడ్జిలకు గ్రిల్స్, సీసీ కేమెరాలు, మైక్‌లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ కేవీ.సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పీ.రత్నావళి పాల్గొన్నారు.

మందుల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు : డీసీపీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం): మందుల విక్రయదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని డీసీప అజిత వేజెండ్ల అన్నారు. గురువారం బందరురోడ్డులోని కమాండ్ కంట్రోల్ రూమ్‌లో నగరంలోని మెడికల్ హోల్ సెల్, రిటైల్ డీలర్లకు ఎన్‌డీపీఎస్ యాక్ట్ 1985, యాక్ట్ 1940 పొందుపరిచిన షెడ్యూల్ డ్రగ్స్ స్టోరేజ్, విక్రయ, వినియోగ నిబంధనలు, అతిక్రమణలపై తీసుకొను చర్యలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెడికల్ హోల్‌సెల్, రిటైల్ డీలర్లకు ఎన్‌డీపీఎస్ యాక్ట్ 11985, డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ యాక్ట 1940లోని నిబంధనాలను వివరించారు, షెడ్యూల్ డ్రగ్స్ స్ట్రిప్స్ పై ఎరుపు రంగు ఎన్‌ఆర్‌ఎక్స్ లేబుల్ కలిగి ఉంటుందని తెలిపారు. వీటి స్టోరేజ్ విషయంలో ప్రత్యేక లాకర్స్ లను ఉపయోగించి వీటి విక్రయాలను ఒక ప్రత్యేక రిజిస్టర్స్ లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలోనూ వీటిని సరైన డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా వినియోగదారులకు అందజేయకూడదని చెప్పారు. ఆ డ్రగ్స్ ను అమ్ముటకు కొనుటకు కలిగి ఉండుటకు సంబంధించిన నియమ నిబంధనలు లైసెన్స్ సంబంధించిన విషయాలపై తీసుకోవాల్సిన జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. అతిక్రమించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో విజయవాడ పశ్చిమ ఏసీపీ డాక్టర్ మనుమంత రావు, డ్రగ్స్ కంట్రోల్ అడ్మినిస్టేట్ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీరామ్ మూర్తి, వన్‌టౌన్ సీఐ సురేష్‌రెడ్డి, భవానీపురం సీఐ అబ్దుల్ సలాం, సూర్యారావుపేట సీఐ వెంకటేశ్వర్లు, డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ అనిల్‌కుమార్, అన్వేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

మండల ప్రజలు అప్రమత్తం : ఎస్ఐ శ్రీను

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెడ్డిగూడెం ఎస్సై ఎస్ శ్రీను గురువారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ వ్యవసాయ పనులు ప్రారంభంకావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ వద్దకు వెళ్లి స్విచ్ అన్ చేయవద్దని, రైతులకు వ్యవసాయం ముఖ్యమైనప్పటికీ ప్రాణాలు అత్యంత విలువైనవని రైతులు జాగ్రతలు తీసుకోవాలన్నారు. ఇంటిలో ఉన్న గృహిణీలు చిన్న పిల్లల పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు. చిన్నారులను తడిసిన గోడలను విద్యుత్ పరికరాలను ముట్టుకోకుండా తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలన్నారు రోడ్ల ప్రక్కన ఉన్న కరంటు స్తంబాలు పట్టుకోవడం చేస్తే షాక్ కొట్టే ప్రమాదం ఉందన్నారు. అలాగే రోడ్ల మీద వర్షపు నీరుతో గోతులు నిండి ఉంటాయని కావున వాహన దారులు తగు జాగ్రత్తగా ప్రయాణాలు చేయాలని సూచించారు. వర్షకాలంలో విష సర్పాలు ఎక్కువుగా తిరుగుతూ ఉంటాయి ప్రజలు, రైతులు తగు జాగ్రత్తలు తీసుకోండి. సంబందిత విషయాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఎస్ శ్రీను కోరారు.

పీడిత జన బాంధవులు సీపీఐ, అనుబంధ ప్రజా సంఘాలు

సభ్యత్వ నమోదులో సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు

విశాలాంధ్ర-రెడ్డిగూడెం : సమాజంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న కార్మిక, కర్షక, మహిళ, యువజన విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల తదితర పీడిత వర్గాల జనవాళికి అండగా వెన్నుదన్నుగా బాంధవులుగా నిలబడి ఉద్యమాలు నిర్వహిస్తూ విజయం సాధిస్తున్నది సీపీఐ అనుబంధ ప్రజా సంఘాలేనని సీపీఐ జిల్లా కార్యదర్శి సీహెచ్ కోటేశ్వరరావు అన్నారు. రెడ్డిగూడెం మండలంలో గురువారం వ్యవసాయ కార్మిక, మహిళా సంఘాల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సీహెచ్ కోటేశ్వరరావు ప్రారంభించి, ప్రసంగించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో సమికృతులైన మహిళలు, వ్యవసాయ కార్మికులు, గ్రామ పెద్దలనుద్దేశించి మాట్లాడుతూ ఆయా రంగాలు, వృత్తులలో పనిచేస్తున్న ప్రజలు పని స్వభావాలనుబట్టి ప్రజా సంఘాలను నిర్మాణం చేసుకొని, సంఘ సభ్యులుగా చేరి మనం ఎదుర్కొంటున్న సమస్యలపై సమైఖ్యత ఉద్యమాలు చేయడంతో పరిష్కరించుకోవడం ఆ సంఘాల కర్తవ్యమని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పాలకులు విఫలమవుతున్నారని, కేవలం ఎన్నికల సందర్భంలో ఇచ్చే ఘుష్కి వాగ్దానాలు మినహా, అధికారంలోకి వచ్చిన తరువాత తెప్ప తగులపెట్టే చందంగా పాలకులు వ్యవహరిస్తున్నారని, ప్రజా సంఘాలు యొక్క బాధ్యత, అవసరం మరింత పెరిగిందని తెలిపారు. సీపీఐ, వ్యవసాయ కార్మిక సంఘాలు ఏడు దశాబ్దాలుగా వీరోచితంగా పోరాడిన ఫలితం గ్రామీణ పేదలకు అనేక సంస్కరణలు చేరువయ్యాయని, ముఖ్యంగా గ్రామీణ ఉపాధి హామి పథకం పింఛన్లు సాధించుకున్నామని, అలాగే రైతులు, మహిళలకు అనేక హక్కులు సాధించుకున్నారని తెలిపారు. యువజన, విద్యా రంగాలలో ఉద్యోగాల కల్పన, శాస్త్రీయ మార్పుల కోసం ఉద్యమించి కొంతమేరకు ముందడుగు వేశారని అన్నారు. కార్మిక ఉద్యోగ సంఘలతో హక్కులను సాధించుకున్నట్లు కోటేశ్వరరావు పోరాటాల సంఘటనలను వివరించారు. మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు సీహెచ్ దుర్గా కోటేశ్వరరావు మాట్లాడుతూ అనాదిగా ఆడవాళ్ళు సమాజంలో ఎన్ని కష్టాలు అనుభవించారో, ఎంత చిన్న చూపుకు గురయ్యారో వివరించి దేశవ్యాప్తంగా భారత జాతీయ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ), ఆంధ్రప్రదేశ్ మహిళ సమాఖ్య మహిళాల హక్కులకోసం, సాధికారత కోసం నిర్వహించిన చారిత్రాత్మక పోరాటాలను సాధించిన విజయాలను వివరించారు. అయినా మహిళలపైన బాలికలపైన పసికందులపై అఘాయిత్యాలు, అత్యాచారాలు, హత్యాలు ఇంకా పెచ్చురిల్లుతునే ఉన్నాయని, పాలకులకు మహిళలకు రక్షణ కల్పించడంలో కఠినమైన చట్టాలు అమలు జరపడం చిత్తశుద్ధి లేనందువల్ల ఈ ఘోరాలు పెచ్చురిల్లుతున్నాయని అన్నారు. మరింత శక్తివంతమైన మహిళా పోరాటాల నిర్వహణలో వీటిఅడ్డుకట్ట వేయాలని దుర్గా కోటేశ్వరరావు అన్నారు. గ్రామ, గ్రామన మహిళ సమాఖ్యను పటిష్టవంతంగా నిర్మించుకోవాలన్నారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం, మహిళా సమాఖ్యలలో పెద్ద సంఖ్యలో సభ్యులను నమోదు చేశారు.

మణిపూర్ మహిళలపై దాడులు దుర్మార్గం

మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శిలు భారతి, దుర్గాంబ

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): మణిపూర్‌లో మహిళలను నగ్నంగా ఊరేగించడం దుర్మార్గమని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గాంబ అన్నారు. మణిపూర్‌లో కుకీ మహిళలను పట్టపగలు నగ్నంగా ఊరేగించే వీడియో వైరల్ అవ్వటం రెండు రోజుల క్రితం వెలుగులోకి వచ్చిందని తెలిసి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నగర అధ్యక్ష కార్యదర్శులు ఓర్సు భారతి, పంచదార్ల దుర్గంబ ఖండిస్తూ సంయుక్త పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వీరిరువురూ మాట్లాడుతూ మణిపూర్‌లో రెండు వర్గాల మధ్య ఆదిపత్యం కోసం ఉన్నత వర్గమైన మోయితి, దిగువ వర్గమైన కుకీలకు జరుగుతున్న మారణకాండలను మణిపూర్ ప్రభుత్వం ఒక వర్గానికి కొమ్ముకాస్తున్నట్లు దేశ ప్రజలకు తేటతెలమైందన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని మణిపూర్ ముఖ్యమంత్రిని వెంటనే తొలగించాలని డిమాండ్ చేశారు. మణిపూర్‌లో జరుగుతున్న ఘటనలపై దేశవ్యాప్తంగా పౌర సంఘాలు, మేధావులు, స్పందించాలని కోరారు.

సీపీఐ సభ్యులు రాంపిళ్ల ఆనంద్ మృతి

విశాలాంధ్ర-విజయవాడ(చిట్టినగర్): సీపీఐ 47 డివిజన్ సభ్యులు రాంపిళ్ల ఆనంద్ (48) హఠాత్ మరణవార్త తెలిసిన వెంటనే సీపీఐ నగర కార్యదర్శి జి కోటేశ్వరరావు, సీనియర్ నాయకులు యాకోబు నివాసానికి వెళ్లి మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆనంద్ గురువారం 3 గంటలకు హఠాత్ మరణం పొందారు. భార్య, ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు. కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతం పట్ల ఆనంద్ ఆకర్షితుడై 2000 సంవత్సరంలో సభ్యత్వం తీసుకుని కమ్యూనిస్టు పార్టీ ఉద్యమానికి, స్థానిక సమస్యల పరిష్కారానికి, 23 సంవత్సరాలుగా కృషి చేస్తూ పార్టీ కార్యక్రమాలన్నింటికీ చురుకుగా పాల్గొనే వారని తెలిపారు. నివాళులర్పించిన వారిలో 47 డివిజన్ కార్యదర్శి ఆర్ మైకేల్, స్థానిక నాయకులు ఆర్ ప్రభుదాసు, జి ఏసు, ఆర్ ప్రదీప్ కుమార్, ఎస్ మోషా, ఆర్ కుమార్, నాగోతి రామారావు, అప్పన్న, సందక శివ తదితులున్నారు.

జనవరి 5న తుది ఓటర్ల జాబితా

విశాలాంధ్ర-విజయవాడ (కృష్ణలంక) : ఇంటింటి పరిశీలన ద్వారా స్పెషల్ సమ్మరీ రివిజన్ ద్వారా ఎలాంటి లోపాలు లేకుండా పటిష్టమైన తుది ఓటర్ల జాబితాను రూపొందించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకారించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు కోరారు. స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో గురువారం స్పెషల్ సమ్మరీ రివిజన్‌లో భాగంగా ఇంటింటి సర్వేపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 సాధారణ ఎన్నికల్లో జగ్గయ్యపేట, తిరువూరు, నందిగామ నియోజవర్గాల్లో సగటున 85 నుండి 89 శాతం పోలింగ్ నమోదు కాగా విజయవాడలోని తూర్పు, సెంట్రల్, పశ్చిమ నియోజవర్గాల్లో సగటున 65 నుండి 67 శాతం పోలింగ్ నమోదైందన్నారు. జిల్లాలో 23 లక్షల 46 వేల 711 మంది జనాబా ఉంటే ఇప్పటి వరకు 16 లక్షలు ఓటర్లుగా నమోదైనట్లు తెలిపారు. ఎలక్ట్రోరల్ పాపులేషన్ రేషియో ప్రకారం మరో 20 నుండి 50 వేల వరకు ఓటర్ల నమోదు జరిగేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. బూత్ స్థాయి అధికారులు ఇంటింటి ఓటర్ల పరిశీలనలో రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎలాంటి అపోహలకు తావు లేకుండా బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకొని బూత్ స్థాయి అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. ఓటర్ల జాబితా పరిశీలలో గుర్తించిన మార్పులు, చేర్పులు, తొలగింపుల వివరాలను నమోదు చేసి అక్టోబర్ 17న సమగ్ర ముసాయిదా ఓటర్ల జాబితా ప్రచురిస్తామన్నారు. ప్రచురించిన జాబితాకు దరఖాస్తులు, అభ్యంతరాలను అక్టోబర్ 17 నుండి నవంబర్ 30 వరకు స్వీకరించడం జరుగుతుందని, దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు అక్టోబరు 28, 29, నవంబరు 18, 19 తేదీల్లో బూత్ స్థాయిల్లో ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని, అందుకు సంబంధించిన పరిష్కారాలను డిసెంబర్ 26 నాటికి పూర్తి చేసి జనవరి 5, 2024న తుది ఓటర్ల జాబితా ప్రచురించడం జరుగుతుందని తెలిపారు. 2024 జనవరి 1వ తేదీ నాటికి 18 ఏళ్ళు నిండి అర్హత కలిగి ఓటర్లుగా నమోదు కాకుంటే వారి నుండి సంబంధిత పత్రాలు తీసుకొని జనవరి 5వ తేదీన ప్రచురించనున్న తుది జాబితాలో పొందుపర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కే.మోహన్‌కుమార్, సబ్ కలెక్టర్ అదితిసింగ్, ఎలక్షన్ సెల్ సూపరిడెంట్ సీహెచ్.దుర్గాప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పీ.ఏసుదాస్, టీడీపీ ప్రతినిధి ఎల్.శివరామ ప్రసాద్, వైసీపీ ప్రతినిధి వై.ఆంజనేయరెడ్డి, సీపీఎం ప్రతినిధి కె.కళ్యాణ్, బీఎస్పీ ప్రతినిధి డీ.శామ్యూల్‌కుమార్, బీజేపీ ప్రతినిధి పీవీ.శ్రీహరి పాల్గొన్నారు.

అనుమానాస్పద మృతి

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: ఓ వ్యక్తి అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటన గురువారం విజయవాడ టూటౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కొత్తపేటకు చెందిన అనిత(40) భర్త చనిపోవడంతో మంద మనోజ్‌కుమార్‌తో సహజీవనం చేస్తుంది. వీరిద్దరు కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అర్ధరాత్రి మనోజ్‌కుమార్ మద్యం సేవించి ఇంట్లో పడిపోయాడు. ఎంతసేప్పటికి లేవకపోవడంతో స్థానికులు సహాయం అడింది.ఎవరూ ముందుకు రాలేదు. దీంతో ఉదయం తోటి కూలీలను పిలుచుకొని ఆటోలో ఆస్పత్రికి తరలించారు.మార్గ మధ్యంలో ఆటోడ్రైవర్ చనిపోయాడని శవాన్ని పంజాసెంటర్‌లో రోడ్డు మీద దింపేసి పోలీసులకు సమాచారం అందిం చాడు. ఈమేరకు పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రీ సర్వే పై గ్రామ సభ

విశాలాంధ్ర-వీరులపాడు: మండల కేంద్రం వీరులపాడులో గ్రామసభ ను తహాశీల్దార్ ఆశయ్య గురువారం నిర్వహించారు. వీరులపాడులో రీసర్వే పూర్తయిన సందర్భంగా రైతుల నుండి అభిప్రాయాలను తెలుసుకునేందుకు గ్రామ సభ నిర్వహించినట్లు తహాశీల్దార్ తెలిపారు. ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే తెలుపగలరని ఆయన అన్నారు.

వీఆర్ఏల రిలే నిరాహార దీక్షలు

విశాలాంధ్ర-వీరులపాడు: వీఆర్ఏలకు కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తూ వీరులపాడు మండల తహాశీల్దార్ కార్యాలయం ముందు వీఆర్ఏలు రిలే నిరాహార దీక్ష గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు చింతల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వీఆర్ఏ లకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని, 2021 నుండి జీతం లో కట్ చేసిన డీఏ తిరిగి చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో మస్తాన్ వలి,చిట్టిబాబు, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

17 మంది జూదరుల అరెస్టు

రూ.50వేలు నగదు, 8బైక్స్, 16 సెల్‌ఫోన్లు స్వాధీనం

విశాలాంధ్ర-విజయవాడ క్రైం: గుట్టుచప్పుడు కాకుండా ఇంట్లో పేకాట అడుతున్న 17 మంది జూదరుల పై స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు దాడులు చేశారు. వారి వద్ద నుండి రూ.50 వేల నగదు, 8 ద్విచక్రవాహనాలు, 16 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. మొఘల్‌రాజ్‌పురంలోని ఓ ఇంట్లో పేకాట అడుతున్నారని స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరోకు సమాచారం రాగా, వారు ఆ ఇంటి పై దాడి చేసి 17 మందిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని మాచవరం పోలీసులకు అప్పగించారు.

రైవస్ కాల్వను పరిశీలించిన కమిషనర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పర్యటనలో భాగంగా నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం నగరంలోని రైవస్ కాలువను పరిశీలించారు. స్థానిక తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి నిడమానూరు వరకు కాలువను పరిశీలించిన కమిషనర్ మాట్లాడుతూ కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా శానిటేషన్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. నగరంలో ఎక్కడైన కాలువల్లో చెత్త వేస్తే వారిని గుర్తించి వారికి జరీమాన విధించాలని సంబందిత అధికారులను అదేశించారు. భవన నిర్మాణ వ్యర్థాలను రోడ్లుపై వేస్తున్న వారిని కూడా గుర్తించాలని, అవసరమైతే సమీప ప్రధాన జంక్షన్లలో సీసీ కెమెరాలు ద్వారా పరిశీలించి చెత్త, నిర్మాణ వ్యర్థాలు వేస్తున్న వారికి జరిమానాలు విధించాలన్నారు. శానిటేషన్ సిబ్బంది ప్రతి ఒక్కరూ పనిలోకి వచ్చి కాలువలు, వీధులు శుభ్రం చేస్తున్నదీ లేనిదీ నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

30న కర్షక, కార్మిక రాష్ట్ర సదస్సు

విశాలాంధ్ర-విజయవాడ: విజయవాడలోని పీబీ సిద్ధార్థ కాలేజీ ఆడిటోరియంలో జులై 30న జరిగే కర్షక-కార్మిక రాష్ట్రసదస్సుకు సంబంధించిన పోస్టర్‌ను రైతుసంఘాల నాయకులతో వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆవిష్కరించారు. విజయవాడలోని బాలోత్సవ భవన్‌లో గురువారం ఈ కార్యక్రమం జరిగింది. శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయానికి, రైతాంగానికి హాని కల్గించే విధానాలను, చట్టాలను, విద్యుత్ బిల్లు-2020ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు మేలు చేసే సోమనాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలన్నారు. రైతు, కౌలురైతులకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రసదస్సులో వేలాదిమంది పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. నాలుగు లేబర్ కోడ్‌లను అమలు చేస్తున్న మోదీ ప్రభుత్వ దుర్విధానానికి వ్యతిరేకంగా పోరాడాలని కార్మిక వర్గాన్ని కోరారు. ప్రజల హక్కుల కోసం పోరాడే సామాజిక ఉద్యమకారులను, పౌరహక్కుల నాయకులను, న్యాయవాదులను, పత్రికల ఎడిటర్లను, జర్నలిస్టులను, ప్రతిపక్ష నాయకులను, మేధావులను, దళిత, ఆదివాసి, మైనార్టీవర్గాల నాయకులతో సహా అనేక మందిని అక్రమంగా నిర్బంధించడం దుర్మార్గమన్నారు. రైతుసంఘం సీనియర్ నాయకులు వై.కేశవరావు, ఆంధ్రప్రదేశ్ కౌలురైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కృష్ణయ్య, జాగృతి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి మరీదు ప్రసాద్, రైతుసంఘం నాయకులు కోటయ్య తదితరులు పాల్గొన్నారు.

నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు మైలవరం
EP No : 95/2011 in O.S.No.211/1999
Between
కేతేపల్లి వెంకట శేషకుమారి - డిహెచ్ఆర్
మరియు
కానూరు సునీల (డైడ్) మరియు ఇతరులు - జెడిఆర్స్
JDR No. 3: కానూరు హిమబిందు, తండ్రి నాగేశ్వరరావు, ప్రమీల రెసిడెన్సీ, మైలవరం - 521230.
JDR No.4: కానూరు నాగజ్యోతి, తండ్రి నాగేశ్వరరావు, ప్రమీల రెసిడెన్సీ, మైలవరం - 521230.
పై నెంబరు పిటీషన్‌లో మీయొక్క హాజరు నిమిత్తం ది. 1-8-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టునందు మీరుగానీ, మీ తరఫున న్యాయవాదిగానీ హాజరై మీయొక్క సమాధానం తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా : 1-8-2023
॥పై కోర్టు ఆర్డర్॥
వి.టి. కిషోర్, న్యాయవాది, డోర్ నెం. 14-76, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా - 521230 సెల్ : 9848084821
మైలవరం, తేది : 19-7-2023

నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు మైలవరం
EP No : 38/2011 in O.S.No.2408/2003
Between
కేతేపల్లి సాంబశివరావు (డైడ్) మరియు ఇతరులు - డిహెచ్ఆర్స్
మరియు
కానూరు సునీల (డైడ్) మరియు ఇతరులు - జెడిఆర్స్
JDR No. 3: కానూరు హిమబిందు, తండ్రి నాగేశ్వరరావు, ప్రమీల రెసిడెన్సీ, మైలవరం - 521230.
JDR No.4: కానూరు నాగజ్యోతి, తండ్రి నాగేశ్వరరావు, ప్రమీల రెసిడెన్సీ, మైలవరం - 521230.
పై నెంబరు పిటీషన్‌లో మీయొక్క హాజరు నిమిత్తం ది. 1-8-2023 తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టునందు మీరుగానీ, మీ తరఫున న్యాయవాదిగానీ హాజరై మీయొక్క సమాధానం తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా : 1-8-2023
॥పై కోర్టు ఆర్డర్॥
వి.టి. కిషోర్, న్యాయవాది, డోర్ నెం. 14-76, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా - 521230 సెల్ : 9848084821
మైలవరం, తేది : 19-7-2023

దావా నోటీసు
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జివారి కోర్టు మైలవరం
Os No : 27/2021
బిట్విన్
రావుల కోటేశ్వరరావు - వాది
మరియు
రావుల వెంకట్రామయ్య మరియు 3 ఇతరులు - ప్రతివాదులు
D1) రావుల వెంకట్రామయ్య, తండ్రి పుల్లయ్య, డోర్ నెం. 2-17, చెవుటూరు గ్రామం, జి.కొండూరు మండలం.
D2) గూడూరి చంద్రావతి, భర్త (లేటు) నాగేశ్వరరావు, డోర్ నెం. 66-3-6, దర్శిపేట, విజయవాడ-10.
D3) మల్లెల విజయ నిర్మల, భర్త ఏడుకొండలు, డోర్ నెం. 1-18/2/ఎఫ్/1, కొత్తగూడ, శేరిలింగంపల్లి, హైదరాబాద్.
D4) రావుల రమణ, భర్త వెంకట్రామయ్య, డోర్ నెం. 66-3-6, దర్శిపేట, విజయవాడ-10.
పై కోర్టునందు దావాలో మీయొక్క హాజరు నిమిత్తం ది. 8-8-2023కి వాయిదా వేసినారు. సదరు వాయిదా రోజు ఉదయం 10.30ని.లకు పై కోర్టునందు మీరుగానీ, మీ తరఫున న్యాయవాది గారుగాని హాజరై సమాధానం తెలుపగలరు. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించబడును.
వాయిదా : 8-8-2023
॥పై కోర్టు ఆర్డర్॥
వి.టి. కిషోర్, న్యాయవాది, డోర్ నెం. 14-76, మైలవరం, ఎన్‌టిఆర్ జిల్లా - 521230 సెల్ : 9848084821
మైలవరం, తేది : 19-7-2023

హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
రిజిస్టర్డ్ ఆఫీస్ : హిందూజా హౌస్, 171, డా. అన్నీ బీసెంట్ రోడ్డు, వోర్లి, ముంబై-400018, కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 54-20-10/1ఎ, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవాడ-520008.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత ప్రకటన
స్వాధీనత ప్రకటన అనుబంధం-4 రూల్ 8(1) చూడుము
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా... విజయవాడలో బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తం **10.04.2023 నాటికి రూ.8,16,19,176/- (ఎనిమిది కోట్ల పదహారు లక్షల పంతొమ్మిది వేల నూట డెబ్బైఆరు రూపాయలు మాత్రమే)** లు మరియు దానిపై వడ్డీని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణఖాతా నం. నం. ATVJVI00772 లోని రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీతలైన ఎం/ఎస్. సాహ్ని సేల్స్ ప్రైవేట్ లిమిటెడ్, బ్లాక్ సి-4, పి.నం.127, 4వ రోడ్డు, కానూరు, న్యూ ఆటోనగర్, విజయవాడ-520007. 2. శ్రీ సురీందర్ సింగ్ సాహ్ని, ఫ్లాట్ నం. 69, గురుద్వారా వీధి, గురునానక్ కాలనీ, విజయవాడ-520008, 3. శ్రీమతి తరంజిత్ కౌర్ సహానీ, భర్త సురీందర్ సింగ్ సహానీ, ఫ్లాట్ నం. 69, గురుద్వారా వీధి, గురునానక్ కాలనీ, విజయవాడ-520008 లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా **తేదీ: 11-04-2023** న డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది. రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8 & 9తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 (4), 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **తేదీ: జులై 18, 2023**న స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు **తేదీ 10.04.2023 నాటికి రూ.8,16,19,176/- (ఎనిమిది కోట్ల పదహారు లక్షల పంతొమ్మిది వేల నూట డెబ్బైఆరు రూపాయలు మాత్రమే)** లు మరియు వడ్డీ మరియు దానిపై చార్జీలకు గాను **ఎం/ఎస్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జికి లోబడి యుండునని ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరడమైనది.
షెడ్యూలు-బి:
ఆస్తి:1 కృష్ణాజిల్లా నున్న ఎస్.ఆర్.ఓ. పరిధిలో విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆర్.ఎస్.నం.532/2లో ఎసి 1.44 సెంట్లు లేదా 0.5827 హెక్టార్ల విస్తీర్ణపు ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** వుయ్యూరు వెంకటరెడ్డికి చెందిన భూమి, **దక్షిణం:** రోడ్డు, **పడమర:** డొంక, **ఉత్తరం:** యరేకరెడ్డి శ్రీనివాసరెడ్డికి చెందిన భూమి. **ఆస్తి:2** కృష్ణాజిల్లా నున్న ఎస్.ఆర్.ఓ. పరిధిలో విజయవాడ రూరల్ మండలం, నున్న గ్రామం మరియు గ్రామ పంచాయతీలో ఉన్న ఆర్.ఎస్.నం.532/2లో ఎసి 1.59 సెంట్లు లేదా 0.5827 హెక్టార్ల విస్తీర్ణపు ఖాళీ స్థలం. **హద్దులు: తూర్పు:** వుయ్యూరు వెంకటరెడ్డికి చెందిన భూమి, **దక్షిణం:** అప్పతు నాగిరెడ్డికి చెందిన భూమి **పడమర:** వాగు, **ఉత్తరం:** బొమ్మారెడ్డి నాగేశ్వరరెడ్డికి చెందిన భూమి. **ఆస్తి:3** కృష్ణాజిల్లా విజయవాడ ఎస్.ఆర్.ఓ. పరిధిలు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ముత్యాలంపాడు ఏరియా, అజిత్‌సింగ్ నగర్‌లో ఉన్న అసెస్‌మెంట్ నం.30223బి/3, డోర్ నం.43-134-9, ఆధారంగా మున్సిపల్ వార్డ్ నెం.21/3, బ్లాక్ నం.134, ఆర్.ఎస్.నం.17 భాగంలో 166.66 చదరపు గజాలు లేదా 139.34 చదరపు మీటర్ల విస్తీర్ణంలో నిర్మించిన ఎ ఆర్.సి.సి. భవనం. **హద్దులు: తూర్పు:** రావూరి కృపారావు, నాగెళ్ల రుతమ్మ ఆస్తులు, **పడమర:** పొన్నుస్వామి మానిక్యం ఆస్తి, **ఉత్తరం:** సాదు కోటేశ్వరరావు ఆస్తి. **దక్షిణం:** కార్పొరేషన్ రోడ్డు.
తేదీ: 18-07-2023
ప్రదేశము: విజయవాడ
ఎం/ఎస్. హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. అధీకృత అధికారి

హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండీ, చెన్నై-600032, Website:www.hindujaleylandfinance.com CIN: U65993MH2008PLC384221
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత ప్రకటన
స్వాధీనత ప్రకటన అనుబంధం-4 రూల్ 8(1) చూడుము
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా... విజయవాడలో బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తం **24.04.2023 నాటికి రూ.5,88,66,835.00/- (ఐదు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల అరవైఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** లు మరియు దానిపై వడ్డీని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణఖాతా నం. నం. **ATVJVI01149 & TNCPCOC000184** లోని రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీతలైన **1.ఎం ఆర్.ఆర్.స్పోర్ట్స్ వేర్ ప్రైవేట్ లిమిటెడ్, హెచ్.నం.6-465/1, మెయిన్ రోడ్డు, గన్నవరం మండలం, సూరంపల్లి, విజయవాడ- 521212; 2. శ్రీ గల్లా వేణుగోపాల్, 4-157, సూరంపల్లె, సూరంపల్లి, కృష్ణా జిల్లా, ఏపీ- 521212. . శ్రీ ప్రసన్న కుమార్ గల్లా, 4-157 సూరంపల్లె, సూరంపల్లి, కృష్ణా జిల్లా, ఏపీ- 521212.4. శ్రీ వెంకటేశ్వర రావు గల్లా, 4-157 సూరంపల్లె, సూరంపల్లి, కృష్ణాజిల్లా, ఏపీ-521212 5. శ్రీమతి రిపబ్లిక్ రాణి గల్లా 4-157 సూరంపల్లె, సూరంపల్లి, కృష్ణాజిల్లా, ఏపీ- 521212.** లకు పిలుపు నిస్తూ అధీకృత అధికారి ద్వారా **తేదీ: 24-04-2023** న డిమాండ్ నోటీసు(లు) జారీ చేయడమైనది.
రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు 2002 యొక్క నిబంధన 8 & 9తో చదివే చట్టం యొక్క సెక్షన్ 13 (4), 13(12) కింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తులను దిగువ సంతకందారు **తేదీ: జులై 17, 2023**న స్వాధీనం చేసుకున్నట్లు ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నిర్వహించరాదని, ఈ ఆస్తితో ఏదేని లావాదేవీలు **తేదీ 24.04.2023 నాటికి రూ.5,88,66,835.00/- (ఐదు కోట్ల ఎనభై ఎనిమిది లక్షల అరవైఆరు వేల ఎనిమిది వందల ముప్పై ఐదు రూపాయలు మాత్రమే)** లు లు మరియు వడ్డీ మరియు దానిపై చార్జీలకు గాను **ఎం/ఎస్ హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జికి లోబడి యుండునని ప్రత్యేకించి రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది.
హామీగా పెట్టిన ఆస్తులను విడిపించుకోవడానికి అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టం యొక్క సబ్ సెక్షన్ 8 యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలను కోరడమైనది.
ఆస్తి యూనిట్ యొక్క షెడ్యూలు:
కృష్ణా జిల్లా, తిరువూరు ఎస్.ఆర్.ఓ పరిధిలు, తిరువూరు మండలం, రామన్నపాలెం రెవిన్యూ, కాకర్ల గ్రామం మరియు గ్రామ పంచాయతీలో పన్ను డిమాండ్ నోటీసు ప్రకారం అసెస్‌మెంట్ నం.324, పాత అసెస్‌మెంట్ నం. 212, ఆర్.ఎస్.నం.212/1 లో ఆర్.సి.సి పైకప్పు గల 1000 చదరపు అడుగుల భవనంతో పాటు ఎసి 0.92 సెంట్లు లేదా 0.369 హెక్టార్ల విస్తీర్ణపు ఖాళీ నివాసిత భూమి. **హద్దులు: తూర్పు:** శ్రీమతి గల్లా రిపబ్లిక్ రాణికి చెందిన భూమి, **దక్షిణం:** గుణదల సాయిబాబుకు చెందిన భూమి, **పడమర:** ఎస్.ఎస్.పి కాలువ, **ఉత్తరం:** గుబ్బల సత్యనారాయణకు చెందిన భూమి.
తేదీ: 17-07-2023
ప్రదేశము: విజయవాడ
ఎం/ఎస్. హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. అధీకృత అధికారి

హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
రిజిస్టర్డ్ ఆఫీస్ : హిందూజా హౌస్, 171, డా. అన్నీ బీసెంట్ రోడ్డు, వోర్లి, ముంబై-400018, కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, బ్రాంచ్ ఆఫీస్: డి.నం: 54-20-10/1ఎ, ఎస్‌బీఐ బ్యాంక్ ఎదుట, రాధాకృష్ణ కంచి సిల్క్స్ పైన, గురునానక్ కాలనీ, మెయిన్ రోడ్డు, విజయవాడ-520008.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత ప్రకటన
స్వాధీనత ప్రకటన అనుబంధం-4 రూల్ 8(1) చూడుము
ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా... విజయవాడలో బ్రాంచ్ కార్యాలయం కలిగియున్న **హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్** అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్స్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002, నిబంధన 9తో చదివే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించిన బకాయి మొత్తం **10.04.2023 నాటికి రూ.8,16,19,176/- (ఎనిమిది కోట్ల పదహారు లక్షల పంతొమ్మిది వేల నూట డెబ్బైఆరు రూపాయలు మాత్రమే)** లు మరియు దానిపై వడ్డీని సదరు నోటీసు అందిన 60 రోజులలోగా చెల్లించవలసిందిగా రుణఖాతా నం. నం. ATVJVI00773 లోని రుణగ్రహీత(లు), సహ-రుణగ్రహీతలైన 1. ఎం/ఎస్. శ్రీ జీఆర్‌టీ ...
తేదీ: 18-07-2023
ప్రదేశము: విజయవాడ
ఎం/ఎస్. హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. అధీకృత అధికారి

హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్
HINDUJA LEYLAND FINANCE
కార్పొరేట్ ఆఫీస్: నం.27/ఎ, డెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గుండీ, చెన్నై-600032, Website:www.hindujaleylandfinance.com CIN: U65993MH2008PLC384221
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 యొక్క సెక్షన్ 13(4) కింద స్వాధీనత ప్రకటన
స్వాధీనత ప్రకటన అనుబంధం-4 రూల్ 8(1) చూడుము
తేదీ: 17-07-2023
ప్రదేశము: విజయవాడ
ఎం/ఎస్. హిందూజా లేల్యాండ్ ఫైనాన్స్ లిమిటెడ్. అధీకృత అధికారి

మణిపూర్‌లో మహిళలపై దుశ్చర్యలకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి

విశాలాంధ్ర,విజయవాడ (గాంధీనగర్) : మణిపూర్ రాష్ట్రంలోని ఒక ప్రాంతంలో ఇద్దరు మహిళలను వివస్త్రలను చేసి, ఊరేగించి, ఆనంతరం మానభంగం చేసినట్లుగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన, కఠోర కర్కశమైన ఘటనను దానిపై శ్రద్ధ వహించని ప్రభుత్వ యంత్రాంగపు నిర్లక్ష్యాన్ని ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్-మహిళా విభాగం, మచిలీపట్నం డివిజన్ సంయుక్తంగా తీవ్రంగా ఖండిస్తోందని మహిళా కన్వీనర్ కె. భవానీదేవి,కో-కన్వీనర్,వి. మణికుమారి,ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ మచిలీపట్నం డివిజన్ సంయుక్త కార్యదర్శులు చిలకలపూడి కళాధర్,ఎస్.ఎం.కె ప్రసాద్, ఉపాధ్యక్షుడు ఎస్.కె.రహీముద్దీన్ తెలిపారు.దోషులను చట్ట ప్రకారం కఠినంగా శిక్షించవలసిందిగా డిమాండ్ చేశారు.భారతమాతను నేను బందీనై పడి ఉన్నాను.శరీరమంతా కారాగారం సంకెళ్ళే నా కలంకారం.అంటూ ఓ నాలుగు దశాబ్దాల క్రితం నేటి భారతం అనే సినిమా ద్వారా ఆడవాళ్లకు జరిగే అన్యాయాలను వెలిగెత్తిన దర్శకుల భయాందోళన నేటికీ దేశమంతా నిజం అవుతూనే ఉన్నది. మణిపూర్ లోని జాతుల కలహాలు ఇద్దరు యువతులను వివస్త్రలను చేసే స్థాయికి దిగజారుతుంటే విశ్వ గురువులమని ప్రగల్భాలు పలికే పెద్దలు ఏం చేస్తున్నట్లు ఎవరిని నిందించాలి ఇది అల్లరి మూకల చిల్లరతనమని సరిపెట్టుకుందామా అని ప్రశ్నించారు. పాలకుల విధానాలు ప్రజలను ప్రభావితం చేస్తాయి అన్నది ఎలా మర్చిపోగలమా సభ్య సమాజం తలదించుకునే సంఘటన ఇది అనేకన్నా సభ్య సమాజం తలదించుకుంది కాబట్టే ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని అనవలెనేమో స్త్రీలకు లభించే గౌరవమే ఆ ప్రాంతపు నాగరికత అభివృద్ధికి ప్రతీక అని చెప్పిన మహనీయుల మాటలను మంటగలిపే కుసంస్కారం దిశగా నేటి సమాజం ఎదుగుతోందా? ఎదుటి వ్యక్తిపై అక్కసు వెళ్లగక్కాలంటే అతని తల్లి, చెల్లి, భార్యను తక్కువ చేసి మాట్లాడడం తప్ప వేరే పద్ధతులు నేర్పని సమాజమా మనది గత ఐదేళ్ల క్రితం కూడా రాజస్థాన్ రాష్ట్రంలో కూడా ఇలాగే భార్యాభర్తలను నగ్నంగా ఊరేగించి అవమాన పరిచిన సంఘటనలో వారు ఆత్మహత్య చేసుకున్న చరిత్ర ఉన్నది. కుల మత ప్రాంత విద్వేషాలన్నింటికీ మహిళలను బలి పశువులను చేసే సంస్కృతి ఇంకెప్పుడు, ఎవరు తిరస్కరిస్తారు.కళ్ళు తెరుచుకుని చూస్తే తప్ప కళ్ళు మూసుకుని ప్రోత్సహిస్తున్న సాంప్రదాయ, సంకుచిత మరియు మితవాద ధోరణుల ఫలితమిద' ని అర్థం కాదు. ద్వేషం ద్వేషాన్ని పుట్టిస్తుంది అన్న ఆంగ్ల సామెతకు ఇలాంటి సంఘటనలన్నీ అద్దం పడతాయి.ఈ సంఘటన సదరు వ్యక్తుల పైన లేదా రెండు జాతుల సమూహాల కు సంబంధించినది మాత్రమే కాదు. పీఠాధిపతుల, పాలనాధిపతుల విధానాల ఫలితమని గుర్తించకపోతే అంతకుమించిన అపకారం మరొకటి లేదు. బయటపడిన సంఘటనను పక్కనపెట్టి అది ప్రసారమవుతున్న సోషల్ మీడియా సంస్థలపై కన్నెర్ర చేయడం ఏ రకమైన విజ్ఞత తప్పులు ఎవరివి శిక్షలు ఎవరికి అన్నారు. 72 రోజులుగా ఆ రాష్ట్రంలో ఇంటర్‌నెట్ షట్ డౌన్ చేయకుండా ఉండి ఉంటే ఇది వరకే ఈ దురాగతాన్ని దేశమంతా వీక్షించి ఉండేది.మూడు మాసాలుగా చెలరేగుతున్న మణిపూర్ హింసలను నిర్లక్ష్యం చేయడం వలన సమస్య మరింత జటిలమై మానవజాతి ఉనికికే ప్రమాదం వచ్చేలా ఉన్నది.కేంద్ర ప్రభుత్వం తగు రీతిలో స్పందించి దిద్దుబాటు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు.

ఈ ఆదివారం సాయంత్రం 6 గంటకు, మీ జీ తెలుగులో మాస్ మహారాజ రవితేజ నటించిన 'రావణాసుర',

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): తెలుగు ప్రేక్షకులకు అంతులేని వినోదం అందించడంలో ఎప్పుడూ ముందుండే జీ తెలుగు ఈ వారం మరో కొత్త సినిమాతో వచ్చేస్తోంది. మాస్ మహారాజ రవితేజ నటించిన సైకలాజికల్ యాక్షన్ థ్రిల్లర్ 'రావణాసుర' సినిమాని వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్గా అందిస్తోంది. టాలీవుడ్ స్టార్ హీరో రవితేజ క్రిమినల్ లాయర్ రవీంద్రగా మెప్పించిన 'రావణాసుర', జూలై 23 ఆదివారం సాయంత్రం 6 గంటలకు, మీ జీ తెలుగులో

పైరోక్సాసల్ఫోన్, ఏఐ ఫార్ములేషన్స్ రెండింటినీ తయారుచేసిన మొదటి భారతీయ కంపెనీగా బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): భారతదేశంలోని అగ్రశ్రేణి వ్యవసాయ ఇన్‌పుట్‌ల ఉత్పత్తిదారులలో ఒకటైన బెస్ట్ ఆగ్రోలైఫ్ లిమిటెడ్, పైరోక్సాసల్ఫోన్ 85 శాతం డబ్ల్యూజీ మరో మూడు కీలక సాంకేతికతలను దేశీయంగా ఉత్పత్తి చేసేందుకు రిజిస్ట్రేషన్ మంజూరు చేయబడిందని పేర్కొంది. తమ 447వ సమావేశంలో, సెంట్రల్ ఇన్‌సెక్టిసైడ్స్ బోర్డ్ అండ్ రిజిస్ట్రేషన్ కమిటీ సెక్షన్ 9(3) ప్రకారం దేశీయంగా పైరోక్సాసల్ఫోన్ 85 శాతం డబ్ల్యూజీని తయారుచేయడానికి బీఏఎల్ యొక్క పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థల్లో ఒకటైన సీడ్లింగ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అనుమతి ఇచ్చింది. కొత్త రిజిస్ట్రేషన్‌తో బీఏఎల్ భారతదేశంలో ఏఐ, పైరోక్సాసల్ఫోన్ సూత్రీకరణలు రెండింటినీ ఉత్పత్తి చేసిన మొదటి, ఏకైక వ్యవసాయ రసాయన సంస్థగా అవతరించింది.

టాటా ఏఐఏ స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్ విడుదల

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ జీవిత బీమా సంస్థల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ) తమ మొట్టమొదటి స్మాల్-క్యాప్ ఫండ్, టాటా ఏఐఏ స్మాల్ క్యాప్ డిస్కవరీ ఫండ్‌ను విడుదల చేసింది. కొత్త ఫండ్ పాలసీదారులకు స్మాల్ క్యాప్ మార్కెట్ క్యాపిటలైజేషన్ స్టాక్‌లలో పెట్టుబడి పెట్టడం ద్వారా దీర్ఘకాలికంగా మూలధన వృద్ధి పొందే అవకాశాన్ని అందిస్తుంది. కొత్త ఫండ్ ఆఫరింగ్ ఈనెల 24 వరకు యూనిట్‌కు రూ. 10 వద్ద అందుబాటులో ఉంటుంది. స్మాల్-క్యాప్ డిస్కవరీ ఫండ్ విడుదల గురించి టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ (సిఐఓ) హర్షద్ పాటిల్ మాట్లాడుతూ, టాటా ఏఐఏ స్మాల్-క్యాప్ డిస్కవరీ ఫండ్ పాలసీదారులకు తమ పెట్టుబడిలపై ఆదాయాన్ని పెంచుకోవడానికి గొప్ప అవకాశాన్ని అందిస్తుందని అన్నారు.

బదిలీపై సుధీర్‌కు సన్మానం

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : పెనుగంచిప్రోలు మండలంలోని ముళ్ళపాడు గ్రామంలోగురువారం ముళ్ళపాడు గ్రామంలో ఉపాధ్యాయులుగా పనిచేస్తూ ఇక్కడ నుండి విజయవాడ ఎంఈఓ గా ప్రమోట్ మీద వెళు తున్న సుధీర్ కి పాఠశాల పిల్లలు మధ్యలో ప్రజా ప్రతినిధి ముళ్ళపాడు ప్రథమ పౌరురాలు గ్రామ సర్పంచి గూ డపాటి.లావణ్య ఆధ్వర్యంలో ఎంఈఓ గా ప్రమోషన్ మీద వెళ్తున్న సుధీర్ కు ఘనం గా సన్మానం నిర్వహించారు. అనంతరం ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ సుధీర్ ఈ స్కూలుకి చేసిన ఎన్నో సేవలను గుర్తించారు. పిల్లలకు మంచి విద్యను అందించారని.వారి ప్రమోషన్ మీద వెళుతున్న సందర్భంగా సంతోషంగానే ఉన్నది కానీ ఇక్కడ పిల్లల్ని స్కూల్లోని విడిచి వెళుతున్నందుకు చాలా బాధాకరంగా ఉందని పలువురు ప్రజాప్రతినిధులు స్కూలు ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యురాలు ఊ ట్ల. నాగమణి. మాజీ ఎంపీపీ గూడపాటి.శ్రీనివాసరావు . పెనుగంచిప్రోలు మండల ఎంపీపీ మర్కపూడి గాంధీ. రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ చేని కుమారి. రాష్ట్ర మైనింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ బత్తుల రామారావు. రాష్ట్ర బీసీ వైసీపీ నాయకులు చేని రాంబాబు.సొసైటీ అధ్యక్షులు గూడపాటి.రవికుమార్. పెనుగంచిప్రోలు మండలం వైస్ ఎంపీపీ గుంటుపల్లి. వాసు గ్రామ పార్టీ అధ్యక్షులు పెనుగంచిప్రోలు మండలం సచివాలయం కన్వీనర్ కన్నమాల శామ్యూల్. జగ్గయ్యపేట మార్కెట్ యార్డ్ డైరెక్టర్ తమ్మిశెట్టి సోమయ్య ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు. స్కూలు ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బురద కొయ్యగా పాల్తియ తండా రోడ్డు

విశాలాంధ్ర-ఎ కొండూరు : ఎన్టీఆర్ జిల్లా ఎ కొండూరు మండలంలోని మాధవరం పంచాయతీ పరిధిలో గల పాల్తియ తండా రోడ్డు బురద కొయ్యగా మారిందని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులుగా తుఫాను కారణంగా పడుతున్న వర్షానికి రోడ్డు బురద మయంగా మారి కనీసం నడవడానికి కూడా ఉపయోగకరంగా లేదని గిరిజనులు తమ గోడును వెళ్ళబోసుకుంటున్నారు గత రెండు రోజుల నుండి తండా రోడ్డు పరిస్థితిపై స్థానిక గిరిజన యువకులు ప్రసార మాధ్యమాల ద్వారా తమ రోడ్డు దుస్థితిని సోషల్ మీడియాలో విస్తృత ప్రచారాన్ని అయితే చేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా గ్రూపులో తెలుసుకున్న టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇంచార్జి శావల దేవదాత్ టిడిపి ఏ కొండూరు మండల పార్టీ అధ్యక్షుడు గడ్డి కృష్ణారెడ్డి తండాలోకి వెళ్లి తండావాసులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా చూసి తండాలో రోడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానిక పత్రిక విలేకరులతో వారు మాట్లాడుతూ గిరిజన తండాలు రూపురేఖలు మారుస్తామన్న ఈ ప్రభుత్వం కనీసం నడవడానికి కూడా రోడ్లను వేయలేకపోతుందని ఇంత బురద మయంగా ఉన్నా రోడ్లపై రైతులు స్కూళ్లకు వెళ్లే పిల్లలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వందలాది కోట్లు సంక్షేమం చేశామనే ఈ ప్రభుత్వం కనీసం సరైన రోడ్డు వసతిని కూడా చేయలేని దుస్థితిలో ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు అలానే మండలంలో గిరిజన తండాల్లో చాలాచోట్ల అంతర్గత రహదారులు డ్రైనేజీ వ్యవస్థలు సరిగా లేవని స్థానిక ఆయన అన్నారు. ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను ఈ ప్రభుత్వం దుర్వినియోగం చేయకుండా ఉండి ఉంటే ఈ రోజున తండాలకు ఇటువంటి పరిస్థితి వచ్చేది కాదని ఆయన అన్నారు తక్షణమే అధికారులు స్పందించి తండావాసులు పడుతున్న ఇబ్బందులను గుర్తించి త్వరతగిన రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపిమండల పార్టీ ప్రధాన కార్యదర్శి వనపర్ల డేవిడ్ రాజు రాజేష్ ఖన్నా తండావాసులు యువత పాల్గొన్నారు. బురదమయంగా మారిన తండా రోడ్లను స్థానిక మహిళలతో కలిసి పరిశీలిస్తున్న తిరువూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ శా వల. దేవదత్ తదితరులు పాల్గొన్నారు.

డేటా చోరీకి పాల్పడింది టీడీపీ నేతలే...

నగర డిప్యూటీ మేయర్ బెల్లందుర్గ

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : విజయవాడ తూర్పు నియోజవర్గంలో ఓట్లు తొలగిస్తున్నానీ, దొంగ ఓట్ల చేరుస్తున్నారని, ఓట్లు గురించి ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్‌రావు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని, గద్దెకు ఓటమి భయం పట్టుకుందని నగర డిప్యూటీ మేయర్ బెల్లం దుర్గ అన్నారు. 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్‌లోని వైసీపీ డివిజన్ కార్యలయంలో గురువారం ఎర్పాటు చేసిన ఇలేఖర్ల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఓటరు జాబితాలో మార్పు, చేర్పులు ఎన్నికల సంఘం పరిధిలో ఉంటాయనే విషయం కూడా గద్దెకు తెలియకపోవడం ఆయన అజ్ఞానానికి నిదర్శనమన్నారు. అధికారంలో ఉండగా డేటా చోరీకి పాల్పడిన టీడీపీ నేతలు డేటా చౌర్యం అంటూ ఆరోపణలకు పాల్పడటం దారుణంగా ఉందన్నారు. దొంగ ఓట్లుతో అక్రమంగా గెలిచిన చరిత్ర గద్దె రామ్మోహన్‌రావుదేననే ఆరోపలున్నాయన్నారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని తూర్పు నియోజవర్గంలో దొంగ ఓట్లు చేర్పించి గెలిచారన్నారు. వలెంటీర్లపై దుష్ప్రచారం దారుణమని, తాజాగా 2వ డివిజన్‌లో ఓ మహిళ పట్ల గద్దె వ్యవహరించిన తీరు తీవ్ర అభ్యంతరకరమని, ప్రభుత్వ పథకాలకు అనుకూలంగా మాట్లాడితే ప్రజలను దూషిస్తారాని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో దేవినేని అవినాష్ గెలుపు ఖాయమన్నారు. అధికార పార్టీకి చెందిన దళిత కార్పొరేటర్‌ను కులం పేరుతో దూషించడం గద్దె అహంకారానికి అద్దంపడుతోందని, నిరంతరం ప్రజల కోసం పాటు పడుతున్న అవినాష్‌ను గెలిపించుకోవాలని ప్రజలు నిర్ణయం తీసుకున్నారన్నారు. 15వ డివిజన్ రామలింగేశ్వరనగర్‌ను దత్తత తీసుకున్నానని చెప్పిన ఎమ్మెల్యే డివిజన్ అభివృద్ధికి చేసింది శూన్యమన్నారు. 15వ డివిజన్ అభివృద్ధిపై బహిరంగ చర్చకు వైసీపీ సిద్ధంగా ఉందని టీడీపీ హయాంలో గద్దె చేసిన అభివృద్ధి, వైసీపీ హయాంలో చేసిన అభివృద్ధిపై దమ్ముంటే చర్చకు రావాని ఆమె ఏమ్మెల్యే గద్దెకు సవాల్ విసిరారు. దొంగ ఓట్లతో గెలిచిన చరిత్ర కలిగిన గద్దె వలెంటీర్లు సేవలను అపహాస్యం చేయడం, వారిని కించపరచడం బాధాకరమన్నారు. టీడీపీ ప్రభుత్వంలో చేసిన తప్పుడు పనులు ఎదుటి పార్టీ వారు కూడా చేస్తారనుకోవడం ఆయన అభద్రతా భావానికి నిదర్శనమన్నారు. ఓటరు లిస్టుల్లో అవకతవకలుకు పాల్పడి గెలిచిన మీ చరిత్ర నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసని, దొంగ ఓట్లతో గెలవాల్సిన అవసరం వైసీపీకి లేదని, ఎన్నికలు ఎప్పుడూ వచ్చిన భారీ మెజారిటీతో గెలిపించడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. టీడీపీ ప్రభుత్వంలో ప్రజల డేటాను అమ్ముకున్నట్లు ఆపార్టీ నేతలపైనే కేసు నమోదయిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు. ప్రజలకు నిస్వార్థంగా సేవ చేస్తూ, కరోన లాంటి విపత్కర పరిస్థితుల్లో కూడా కుటుంబాన్ని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ధైర్యం చెబుతూ అండగా నిలిచింది వలెంటీర్లును అవమాన కరంగా మాట్లాడటం సిగ్గు చేటన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, ఏమ్మెల్యే గద్దె కరోనాకు భయపడి కనీసం ఇళ్ళలో నుండి బయటకు రాకుండా ఇప్పుడు తమ రాజకీయ స్వార్థం కోసం ప్రజల్లో ప్రభుత్వానికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక వలెంటీర్లుపై అసత్య ప్రచారాలు చేయడం మంచి పద్ధతి కాదన్నారు. వలెంటీర్లలో 60 శాతంపైగా మహిళలే ఉన్నారని, మహిళలకు మీరిచ్చే గౌరవం ఇదేనా? అని వచ్చే ఎన్నికల్లో మహిళలు తగిన బుద్ధి చెపుతారని హెచ్చరించారు. గద్దె మరొకసారి ప్రభుత్వం, వలెంటీర్లు మీద నోటికొచ్చినట్లు మాట్లాడితే మా పార్టీ కార్యకర్తలు చూస్తూ ఊరుకోరని, తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు.

సీఎం జగన్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు..

విశాలాంధ్ర-మంగళగిరి : సీఆర్‌డీఏ పరిధిలోని పేదలం దరికీ ఇళ్ల పథకం లే అవుట్‌లలో ఇళ్ల నిర్మాణాలకు ఈ నెల 24న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మంగ ళగిరి మండలం కృష్ణాయపాలెం లే అవుట్‌లో శంకు స్థాపన, తుళ్ళూరు మండలం వెంకటపాలెంలో నిర్వహిం చనున్న బహిరంగ సభకు హాజరగుతున్నందున ఏర్పాట్లను గురువారం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, జిల్లా ఎస్పీ ఆరీఫ్ హాఫీజ్, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, తెనాలి సబ్ కలెక్టర్ గీతాంజలి శర్మ, అసిస్టెంట్ కలెక్టర్ శివనారాయణ శర్మతో కలసి పరిశీలిం చారు. కృష్ణాయపాలెం లే అవుట్‌లో ఇళ్ళ నిర్మాణాల శంకుస్థాపన పైలాన్, మోడల్ హౌస్ నిర్మాణం, హెలి ప్యాడ్ ఏర్పాటు పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ముఖ్యమంత్రి లాంఛనంగా శంకుస్థాపన చేయనున్న ప్లాట్ వద్ద, వనమహోత్సవం సందర్భంగా మొక్కలు నాటే ప్రాంతంలో, లబ్ధిదారులకు ఇంటి మంజూరు పత్రాలు పంపిణీ కోసం ఏర్పాటు చేయాల్సిన సభ వేదిక, వీఐపీ వాహనాల పార్కింగ్, లబ్దిదారుల ప్రయాణ వాహనాల పార్కింగ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లపై కలెక్టర్ అధి కారులతో చర్చించి తగు సూచనలు జారీ చేశారు. వెంకటపాలెంలో బహిరంగ సభ వద్ద ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ పనులు, బహిరంగ సభ ప్రాంగణంలో వేదిక, గ్యాలరీల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం అధికారులతో సమావేశం నిర్వహించారు. బహిరంగ సభ వద్ద నిర్వహణ, సభకు హాజరయ్యే లబ్ధిదారులు, ప్రజలకు సౌకర్యం కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లపై అధికారులతో చర్చించి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డీఎఫ్ఓ శివరామకృష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకట శివరామిరెడ్డి, ఆర్డీవో ప్రభాకర్ రెడ్డి, హౌసింగ్ పీడీ వేణుగోపాల్, జడ్పీ సీఈవో మోహనరావు, డీఆర్‌డీఏ పీడీ హరిహరనాథ్, డ్వామా పీడీ యుగంధర్ కుమార్, భూగర్భజలవనరుల శాఖ ఉప సంచాలకులు వందనం, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, మార్కె టింగ్ శాఖ ఏడీ రాజబాబు, ఆర్ అండ్ బీ ఎస్ఈ ఆర్.శ్రీనివాస మూర్తి, ఉద్యానశాఖ అధికారి రవీంద్ర, వ్యవసాయశాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు, తహాశీల్దార్లు రాంప్రసాదు, నాగిరెడ్డి, ఫణీంద్రబాబు పాల్గొన్నారు.

23న సోమేపల్లి పురస్కార ప్రధానోత్సవ సభ

విశాలాంధ్ర-గుంటూరు : రమ్య భారతి సాహిత్య త్రైమాస పత్రిక ఆధ్వర్యంలో ఈ నెల 23వ తేదీన ఉదయం 10 గంటలకు స్థానిక పద్మావతి కళ్యాణ వేదిక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణం బృందావన్ గార్డెన్స్‌లో 14వ జాతీయస్థాయి చిన్న కథల పోటీలలో అత్యుత్తమ కథా రచయితలు ఏడుగురు విజేతలకు సోమేపల్లి పురస్కార ప్రధానోత్సవ సభ నిర్వహిస్తున్నట్లు సంపాదకులు చలపాక ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ సాహిత్యవేత్త డాక్టర్ వెలువోలు నాగరాజ్యలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర అభ్యుదయ రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి వల్లూరు శివప్రసాద్, దేవస్థానం అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, న్యాయనిర్ణేత శ్రీ శ్రీ కంఠస్ఫూర్తి, పురస్కార ప్రదాత సోమేపల్లి వెంకటసుబ్బయ్య పాల్గొంటారని చెప్పారు. నగరంలోని కథా రచయితలు, సాహితీవేత్తలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ప్రజల సహకారంతోనే పారిశుధ్యత

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : ప్రజల సహకారంతోనే నగరంలో పారిశుధ్య నిర్వాహణ సాధ్యమని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అన్నారు. బ్యాంక్ అఫ్ బరోడా 116వ వార్షికోత్సవం సందర్భంగా వీఎంసీ ఆధ్వర్యంలో మధురానగర్ నుండి బీఆర్‌టీఎస్ రోడ్‌లోని ఫుడ్‌కోర్ట్ జంక్షన్ వరకు గురువారం నిర్వహించిన ర్యాలీని కమిషనర్ ప్రారంభించి మాట్లాడుతూ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు నగరంలోని 64 శానిటరీ డివిజన్లలోని ఇళ్ళ నుండి వచ్చే చెత్తను వారి ఇంటి వద్దనే విభజించి తడి చెత్తను ఆకుపచ్చ బుట్ట, పొడి చెత్తను నీలిరంగు బుట్ట, ఎరుపు రంగు బుట్టలో ప్రమాదకర వ్యర్థాలను సిబ్బందికి అందజేయాలన్నారు. శానిటేషన్ సిబ్బందికి బ్యాంక్ అఫ్ బరోడా అందించిన 116 రెయిన్ కోట్లును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అఫ్ బరోడా డీజీఎం అండ్ విజయవాడ రీజినల్ హెడ్ చందన్‌సాహూ, డీఆర్ఎం ఏవీ.భాస్కరం, బ్యాంక్, వీఎంసీ అధికారులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ

విశాలాంధ్ర-తాడేపల్లి : పొలకంపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మధ్యాహ్న భోజన పథకాన్ని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. స్కూల్ పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించి అనంతరం మధ్యాహ్న భోజన పథకంలో చిన్నారులతో కలిసి భోజనం నాణ్యతను స్వయంగా తిని పరిశీలించారు. పిల్లలకు మెను ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని ఉపాధ్యాయులను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం నాడు-నేడు పనులను పరిశీలించి, చిన్నారులకు చాక్లెట్లను పంచారు. కార్యక్రమంలో వైసీపీ పట్టణ కన్వీనర్ బుర్రముక్కు వేణుగోపాల్ స్వామి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఈదులమూడి డేవిడ్ రాజ్, మేకా వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఫీల్డ్ అసిస్టెంట్ లేక ఆగిన ఉపాధి హామీ పనులు

విశాలాంధ్ర-కంచికచర్ల : కంచికచర్ల మండలం పేరకల పాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్ గురువారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అన్ని సదుపాయాలు అందుబాటులో ఉండేందుకుగాను జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జగనన్న పాలనలో రేషన్ కార్డు మొదలు 11 రకాల ధ్రువపత్రాలను వాలంటీర్లు అర్జీలను తీసుకొని సర్టిఫికెట్లను ఇంటికి తీసుకొచ్చి ఇస్తున్నారని అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సర్పంచ్ మన్నె సాత్విక మాట్లాడుతూ ఉపాధి హామీకి సంబంధించి గ్రామంలో ఫీల్డ్ ఆఫీసర్ లేక పోవడంతో గత నాలుగు నెలలు క్రితం గ్రామంలో తీర్మానం చేసి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కి ఇవ్వటం జరిగింది. గత నాలుగు నెలలుగా గ్రామంలో ప్రజలు ఉపాధి హామీ పనులు లేక పోవడం వలన పూర్తిగా నష్ట పోయారన్నారు.ఈ రోజు గ్రామంలో జరిగిన సురక్ష కార్యక్రమంలో ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ ఫీల్డ్ అసిస్టెంట్ ని ఎలా ఏర్పాటు చేస్తారు.గ్రామ మొదటి పౌరురాలు అయిన నాతో తెలపకుండా గతంలో మేము చేసిన తీర్మానం పక్కన పెట్టేసి ఇప్పుడు ఎలా ఫీల్డ్ ఆఫీసర్ ని ఎలా నియమిస్తారు అని అన్నారు. ప్రభుత్వ పథకాల విషయంలో కూడా గ్రామంలో టిడిపి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అని ప్రజల మధ్య వ్యత్యాసం చూపిస్తున్నారు సచివాలయ ఉద్యోగులు.గతంలో పనిచేసిన ఉద్యోగులు టిడిపి సానుభూతిపరులని వారిని ఉద్యోగం నుంచి తొలగించడం ఇది ఎంతవరకు సమంజసం అని అన్నారు.ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ గ్రామ సర్పంచ్ అయిన నాకు ఇచ్చే విలువ ఇదేనా అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మలక్ బషీర్ జడ్పిటిసి వేల్పుల సునీత అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : కొలకలూ రులో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సిపి ప్రభుత్వం గ్రామ సచివాలయాలను ఏర్పాటు చేసి ప్రజలకు అందుబాటులో ఉండి అన్నిరంగాల్లో సహాయసహకా రాలు అందిస్తుందని చెప్పారు. ఎన్నడూ లేని విధంగా వాలంటీర్లను ఏర్పాటు చేసి తద్వారా ఇంటింటికి ప్రభుత్వ పథకాలను అందజేస్తున్నారని ప్రజలు ఆఫీసుల చుట్టూ తిరగకుండా మంచి ఏర్పాట్లు చేశారని చెప్పారు. అదే విధంగా తెనాలి పట్టణ 7,8 వార్డుల పరిధిలోని సచివాలయాలలో జగనన్న సురక్ష కార్యక్రమం క్యాంపు ఏర్పాటు చేసి కుల, ఆదాయ ఇతర సర్టిఫికెట్లను దరఖాస్తు చేసుకున్న వారికి అందజేశారు. తెనాలి, గంగానమ్మపేటలోని రైతు బజార్‌లో ప్రజలకు తక్కువ ధరలో నాణ్యమైన బియ్యం అందించే స్టోర్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ, తెనాలి రైస్ మిల్లర్స్ అసోసియే షన్ ఆధ్వర్యంలో శివకుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-తుళ్లూరు : వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరిం చాలని కోరుతూ గురువారం తుళ్లూరు తహశీల్దార్ కార్యా లయం వద్ద వీఆర్‌ఏలు ధర్నా చేశారు. వీరి ధర్నాకు మద్దతు తెలిపి మాట్లాడుతున్న సీఐటీయూ రాజధాని డివిజన్ అధ్యక్షులు ఎం.రవి మాట్లాడుతూ వీఆర్‌ఏలకు తెలంగాణ రాష్ట్రంలో ఇస్తున్న విధంగా ఏపీలో కూడా పే స్కేల్ అమలు చేయాలని, అర్హత కలిగిన వీఆర్‌ఏలకు వీఆర్వోలుగా ప్రమోషన్ ఇవ్వాలన్నారు. తుళ్లూరు మండల వీఆర్‌ఏలకు రెండు నెలలుగా పెండింగ్ ఉన్న జీతాన్ని వెంటనే చెల్లించాలని, వీఆర్‌ఏలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు జరపాలని డిమాండ్ చేశారు. తుళ్లూరు తహశీల్దార్ కార్యాలయంలో అధికారులకు వీఆర్‌ఏలు అర్జీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్కే ఆదాం, షఫీ, కె.రమ్య తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ అనూషకు సత్కారం

విశాలాంధ్ర-మంగళగిరి : నేషనల్ క్వాలిటీ ఎస్సూరెన్స్ స్టాండర్డ్స్(ఎన్క్యాస్) గుర్తింపు పొందిన ఏపీలోనే తొలి యూపీహెచ్‌సీ అయిన కార్పొరేషన్ పరిధి గణపతినగర్ డాక్టర్ వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావులు సందర్శించి హెల్త్ సెంటర్ వైద్యాధికారిణి డాక్టర్ అనుష్కకు దశ్శాలువాతో సత్కరించారు.

మహిళలపై అరాచకాల నిరోధంలో ప్రభుత్వం విఫలం

విశాలాంధ్ర-మంగళగిరి : రాష్ట్రంలో మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రాష్ట్ర టీడీపీ మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య విమర్శిం చారు. తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో అసభ్యపోస్టులు పెట్టిన వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. గురువారం టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, నియోజకవర్గ టీడీపీ మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మితో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఎనిమిది గంటలకు ఒక మహిళపై అత్యాచారం, రోజుకు 50 మందికిపైగా మహిళలపై దాడులు జరుగు తున్నాయని, వీటిని అరికట్టడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. నాలుగున్నరేళ్ల పాలనలో మహిళలపై దాడులు, అత్యాచారాలు, హత్యలు, వేధింపులు పెరిగాయన్నారు. ఈ సంఘటనలపై తెలుగు మహిళ ప్రతినిధులు ఎక్కడికక్కడ నిలదీస్తుంటే వారిపైనే కేసులు, సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపారు. తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ సీఎం జగన్ భార్య భారతిపై సోషల్ మీడియాలో పోస్టులు పెట్టారంటూ ఆగమేఘాలపై అరెస్టులు చేస్తున్న పోలీసులు ఇతర మహిళలను అత్యంత నీచంగా దూషిస్తూ పోస్టులు పెడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పశ్నించారు. సీఎం జగన్‌కు మహిళలంటే గౌరవం లేదని, గత ఎన్నికలకు ముందు మహిళల కోసం ప్రకటించిన మేనిఫెస్టోను అమలు చేయకుండా మోసం చేశారని విమర్శించారు. ఆరుద్ర భూలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడంపై ప్రశ్నించిన టీడీపీ రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు వంగళ పూడి అనితపై సోషల్ మీడియాలో అసభ్య ప్రచారం చేయడం జగన్ రెడ్డి దిగజారుడు రాజకీయానికి పరాకష్ఠ అన్నారు. రానున్న ఎన్నికల్లో ఈ దుష్టపాలనకు చరమగీతం పాడి చంద్రబాబును మళ్లీ సీఎంగా చేసేలా మహిళలంతా కంకణం కట్టుకోవాలని కోరారు.